జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# తొమ్మిది మంది పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్
# ఆరుగురు ఎంపీవోలకు షోకాజులు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా ,(ఆగస్టు.03)జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి:–నకిలీ హాజరు నమోదు చేసి విధులలో నిర్లక్ష్యం వహించిన తొమ్మిది మంది పంచాయితీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు శనివారం సస్పెండ్ చేశారు.పంచాయితీ కార్యదర్శులు వారి విధులలో భాగంగా ప్రతిరోజు డీఎస్ఆర్ యాప్లో హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని,కానీ వారు నకిలీ హాజరు నమోదు చేసినట్లు తెలియడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

అదేవిదంగాపంచాయితీ కార్యదర్శులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం చేసిన ఆరుగురు మండల పంచాయితీ అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేసారు.

# ఆరోపణలు అవాస్తవం, దరఖాస్తును నకిలీ లెటర్ ప్యాడ్ గా చిత్రీకరణ, ఖండించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల శ్రీనివాస్,

**జనసముద్రం న్యూస్ భీమారం ఆగస్టు 3:**

తాను ఎలాంటి భూ ఆక్రమణలకు పాల్పడలేదని కానీ కొందరు పనిగట్టుకొని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల శ్రీనివాస్ అన్నారు, శనివారం రోజున భీమారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లెటర్ ప్యాడ్ నకిలీది సృష్టించి భూ ఆక్రమన చేయడానికి ప్రయత్నించినట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, కానీ భీమారం గ్రామానికి చెందిన జాడీ రమాదేవి అనే మహిళ నేను నిరుపేద కుటుంబానికి చెందిన దానిని నాకు నివసించడానికి పోతనపల్లిలో ప్రభుత్వ స్థలం కేటాయించాలని 12-07-2025తేదీనమంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , కిదరఖాస్తు చేసుకోగా భీమారం తహసిల్దార్ కు పరిశీలన చేయమని రాయడంతో స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలనకు వెళ్లారని, కానీ కొందరు నేను నకిలీ లెటర్ ప్యాడ్ తయారు చేసినట్టు ఆరోపిస్తున్నారని, కానీ అది దరఖాస్తు మాత్రమే అని ప్రజలు వాస్తవాలను గ్రహించాలని కోరారు




# రాజీవ్ యువ వికాసం లోన్లు ఇచ్చేదెన్నడు






**-ఎన్నికల్లో యువతకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి.**
**-ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 03: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని గోనకల్ గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య జెండాను జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరారు.రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులు ఎంతోమంది అప్లై చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రాజీవ్ యువ వికాసం లోన్లు ఇవ్వలేదని, ఎప్పుడిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు లోన్లు కేటాయించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం గోనకల్ గ్రామ శాఖ ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా నూనె భూపాల్,కార్యదర్శి కాంపల్లి శ్రీకాంత్,కోశాధికారి కర్ణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆర్కపల్లి మహేష్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రాగం వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి కాంపల్లి లవన్,ఏఐవైఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్,కాంపల్లి ప్రవీణ్, అరవింద్,రాజు, శంకర్,మండారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధ జూనియర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల బోనాల సంబరాలు

**-సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలి**
**-పోతురాజు విన్యాసాలతో,తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా**
**-ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యమ గాయకులు రజిని సాయి చంద్,రాష్ట్ర హరితసేన అధ్యక్షులు మాధురి వెంకటేష్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.03) జనసముద్రం న్యూస్**






దమ్మాయిగూడ మున్సిపాలిటీ,కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ జూనియర్ మరియు స్ఫూర్తి డిగ్రీ కళాశాలలోబోనాలు,అమ్మవారికితొట్టెలసమర్పించారు.తెలంగాణసంస్కృతి సంప్రదయాలతో విద్యార్థులు అమ్మవారికి బోనాలు చేసి,కీసర లో ఊరేగింపుగా తరలివెళ్లి బంగారు మైసమ్మ ఆలయంలో సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ గాయకులు సాయి చంద్ సతీమణి రజిని,తెలంగాణ రాష్ట్ర హరితసేన అధ్యక్షులు కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ లు విచ్చేసి కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటి బోనాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బోనమెత్తి విద్యార్థులతో బోనాల పండుగ సంబరాలలో పాల్గొన్నారు.అనంతరం సాయిచందు సతీమణి రజిని మాట్లాడుతూ బోనాల సంబరాల్లో విద్యార్థులుతో కలిసి పాల్గొనడం,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కళాశాల్లో ప్రాంగణలో మొక్క నాటట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థులకు చదువుతుతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయల పట్ల అవగాహన కల్పించడం,సమాజంలో పెరుగుతున్న టెక్నలజిని కూడా వారికి శ్రద్ధ కళాశాల ఆధ్వర్యంలో అందించాలని సూచించారు.మాధురి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సమాజం, సంప్రదాయం పట్ల అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టాలని కళాశాల అధ్యాపకులకు సూచించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యపై దృష్టి సారించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మాదార్, నసిర్,అధ్యాపకులు నర్సింహ,భాస్కర్,కీసర మాజీ ఎంపిపి రామరం సుజాత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి,జర్నలిస్ట్ కర్రె గణేష్, భవాని శంకర్,గోరంటి ప్రవీణ్,చినీంగని బాల్రాజ్, రాగులగణేష్ముదిరాజ్,రెడ్డబోయినమహేష్ముదిరాజ్,సుమన్ బన్నీ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 3**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎం ఎస్ పి నియోజక వర్గ ఇంచార్జి పులి సోమయ్య అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ఎం ఎస్ పి జాతీయ నాయకులు, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేయూత పెన్షన్ దార్ల మహాగర్జన ఆగస్టు 13న చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి .పాషా విహెచ్పిఎస్జిల్లా నాయకులు మొలుగూరి కుమార్,జెర్రిపోతులనారాయణ,శ్రావణ్,జలేంద్రాచారి,



సంద వెంకన్న,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు సురుగు ఐలయ్య, జిల్లా నాయకులు దాసరి సంజీవ, కందిపాటి బిక్షపతి మాదిగ,సంగపొంగు శ్రీను,అంజిబాబు, బందేల కిరణ్, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తీ మణి తదితరులు పాల్గొన్నారు,

# ప్రజాపాలనలో ఎల్కతుర్తి మండల అభివృద్ధి అందని ద్రాక్షేనా ?

**- మూడు జిల్లాలను కలిపేనడి చౌరస్తాలో కారు చీకట్లు.**
**- హైమాక్స్ లైట్స్ ప్రారంభనికి నోచుకోని పరిస్థితి.**
**- మండల సుందరీకరణ పనులు ముందుకు సాగడంలేదు.**
**- ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లడానికి సైన్ బోర్డ్స్ లేవు .**
**- సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో ఇంకా జాప్యం.**
**- మంచినీటిని సప్లై చేసే పైపులు పగిలిపోయాయి.**
**- కలెక్టర్,ఎమ్మెల్యే,సిసి వచ్చి సర్వే చేసిన త్రిబుల్ ఐటీ ఏమైంది.**
**- రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులకు పంగనామాలు.**
**- చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ కట్టిస్తామన్న మీ మాట ఏమైంది.**
**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.**

**జనసముద్రం న్యూస్ 3 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలొ విలేకరుల సమావేశము ఏర్పాటుచేసి అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ జోరు తగ్గింది బోరుకు వచ్చింది కాబోలు, ఎల్కతుర్తి మండల కేంద్రములో కూడలి నిర్మాణ పనులు వేగం తగ్గింది అని మండలంలో అభివృద్ధి కార్యకలాపాల చురుకుతనం తగ్గి సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదని మూడు జిల్లాలను కలిపే నడి చౌరస్తాలో కారు చీకట్లు కమ్ముకున్నాయి, వున్న లైట్స్ తీసేసి అభివృద్ధి అని హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసిన ప్రారంభనికి నోచుకోని పరిస్థితివుంది. చికట్లో ప్రజలునాన ఇబ్బందులు పడుతూ తిరుగుతున్నారని, కనీసం మండలంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లడానికి దారిని చూపించే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చెయ్యకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది గా మారిందని కొత్తగా ఈ దారిలో వచ్చేవాళ్ళు గమ్యం




ఎటు వెళ్లాలో తెలియక సతమత మావుతున్నరని, సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో ఇంకా జాప్యం తో వర్షంవల్ల నీరు మొత్తం రోడ్ల మీదకు వచ్చి గ్రామ ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని డ్రైనేజీలు తీసే క్రమంలో ధ్వంసమైన మంచినీటిని సప్లై చేసే పైపులు పగిలిపోయి ఎల్కతుర్తి గ్రామ ప్రజలు త్రాగునీటి కొరత కూడా ఎదుర్కొంటున్నారు, త్రిబుల్ ఐటీ కోసం మడిపల్లె దారిలో ఉన్న అసైన్ భూములను సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే కోసం కలెక్టర్,ఎమ్మెల్యే,సిసి వీళ్ళందరూ వచ్చి సర్వే చేసి భూసేకరణ చేసి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు త్రిబుల్ ఐటీ ఊసే లేదు అసలు త్రిబుల్ ఐటీ ఎల్కతుర్తి మండలానికి వస్తుందా, త్రిబుల్ ఐటీ అందని ద్రాక్షేనా అని చింతలపల్లె గ్రామ ప్రజలు త్రిబుల్ ఐటీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని వాళ్లకు పని ఉపాధి కలుగుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. మండలం కేంద్రం నుండి త్రిబుల్ఐటీ ఇంకా ఎక్కడికి తరలించారా అని అనుమానంవ్యక్తంచేస్తున్నారు.నిరుద్యోగులనుదుటున రాజీవ్ యువ వికాసం పేరుతో పంగనామాలు, నిరుద్యోగులకు వ్యాపారం చేసుకోవడానికి రుణాలు ఇస్తామనిప్రతిఒక్కనిరుద్యోగివ్యాపారం చేసుకోవాలని చెప్పిన ప్రభుత్వం ఇవాళ నిరుద్యోగులను యువ వికాసాన్ని మర్చిపోయింది.

ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ కట్టిస్తామన్న మీ మాట ఇప్పటివరకు నెరవేరలేదు, చిరువ్యాపారాలు,కూరగాయలు అమ్ముకునే వాళ్ళు రోడ్ల మీద బండ్లు పెట్టుకొని జీవనోపాధి వెల్లదిస్తున్నారు. ఎవరిని అడగాలో దిక్కుతోచని ప్రభుత్వ పరిపాలనలో బోరుణ విలపిస్తున్నారు. ఇది కూడా మీ కంటికి కనబడడం లేదా ఇప్పటికైనా వాళ్ళకి తగు న్యాయం చేసి కాంప్లెక్స్ కట్టించాలని భారతీయ జనతా పార్టీ తరఫున మీకు మీ బాధ్యతలను గుర్తు చేస్తున్నాము. ఇప్పటికైనా మీరు ఎల్కతుర్తి అభివృద్ధికి పాటుపడతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఒకవేళ దున్నపోతు మీద వాన పడినట్లు పాలకులు అభివృద్ధినీ మరచిన రోజు మేము ధర్నాలు చేసైన అభివృద్ధి సాధించుకుంటామని తెలియజేస్తున్నాం.పైరవీలు మానుకొని ప్రజాపాలన అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ అందేలా చూడాలని ప్రజల తరఫున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడెపు శ్రీ వర్ధన్, కోడం రమేష్, మాజీ సర్పంచ్ కుడుతాడు రాజు, సుకిన్ సుధాకర్, శ్యాంసింగ్ సల్పాల కిరణ్,దేవా రావు, మన్నుర్తి తిరుపతి, బొక్కలపాటి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.